ప్రజాశక్తి
మంగళవారం 17 జనవరి 2023

బహుమతులు అందజేస్తున్న నాయకులు

సంక్రాంతి పాయె...ఇక ఉగాదికా?

- జగనన్న కాలనీల గృహ ప్రవేశాలు మళ్లీ వాయిదా - నిర్మాణాలు పూర్తి కాకపోవడమే కారణం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సంక్రాంతికి సొంతింటిలో చేరాలని భావించిన పేదలకు మళ్లీ నిరాశ ఎదురైంది. ఇప్పటికే పలు దఫాలు వాయిదా పడిన జగనన్న కాలనీల గృహ ప్రవేశం మరోసారి వాయిదా పడింది. మొదట గత ఏడాది డిసెంబరు అన్నారు. ఆ తర్వాత సంక్రాంతికి ఉండొచ్చన్నారు. ఇప్పుడు ఉగాది అంటున్నారని తెలిసింది...

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల స్థలాలను పంపిణీ చేసింది. గృహ నిర్మాణాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తోంది. జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. గతేడాది జూన్‌లో శంకుస్థాపన వారోత్సవాలు నిర్వహించారు. లబ్ధిదారులతో భూమిపూజ కూడా చేయించారు. ఆ కాలనీలలోని ఇళ్ల గృహ ప్రవేశాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత గతేడాది డిసెంబర్ చివర్లో గృహ ప్రవేశం ఉంటుందని అన్నారు. తరువాత సంక్రాంతికి మార్చాయి. ఇప్పుడు సంక్రాంతి కూడా పోవడంతో ఉగాదికి గృహ ప్రవేశాలు చేయించాలని భావిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాకపోవడమే అందుకు ప్రధాన కారణం. క్షేత్ర స్థాయిలో వాలంటీర్ల నుంచి సిబ్బంది, అధికారులు అందరూ లబ్ధిదారులపై ఒత్తిడి తెచ్చినా వారు ముందుకు కదలలేదు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 48,349 మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేశారు. వాటిలో ఇప్పటి వరకూ 43,699 గ్రౌండింగ్ అయ్యాయి. అయితే వాటిలో 10,820 ఇళ్లు మాత్రమే పునాది స్థాయి, పునాది కంటే పై స్థాయికి చేరాయి. మిగిలిన వన్నీ పునాది స్థాయిలోపే ఉన్నాయి. 4,852 ఇళ్లు అసలు ప్రారంభమే కాలేదు. ఇప్పటి వరకూ 1,271 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. గ్రౌండింగ్ అయిన ఇళ్లలో 2.90 శాతం ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. 2,494 మంది లబ్ధిదారులు తాము ఇళ్లు నిర్మించికోలేమని తేల్చి చెప్పేశారు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80లక్షలనే రాష్ట్ర ప్రభుత్వం ఈ జగనన్న కాలనీ లబ్ధిదారులకు అందిస్తోంది. బయట మార్కెట్‌లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్మాణ సామాగ్రి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ఇళ్లను నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. డబ్బులున్న వారు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల ఒత్తిడితో మరికొందరు వడ్డీలకు అప్పులు తెచ్చి, బంగారు తాకట్టు పెట్టి ఇళ్లను నిర్మించుకుంటున్నారు.

పత్తికొండలో పునాదుల దశలోని జగనన్న కాలనీలోని ఇళ్లు

మౌలిక సదుపాయాలూ కరువే..

ఇంటి పట్టాలు ఇచ్చిన ప్రాంతాలు నివాసయోగ్యంగా లేకపోవడంతో లబ్ధిదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. కర్నూలు నగరంలో ఇప్పటికే పేదలకు పట్టాలిచ్చిన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించలేదు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వేల మందికి 2007లో ఇందిరమ్మ ఇళ్లు ఫేజ్-2 కింద జగన్నాథగట్టు వద్ద పట్టాలిచ్చారు. అప్పట్లో సిపిఎం ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్ చొరవతో ఇందిరమ్మ ఇళ్లు ఫేజ్-3 కింద 2008లో పందిపాడు వద్ద 52 ఎకరాలను కొనుగోలు చేసి 2500 మంది లబ్ధిదారులకు ఇచ్చారు. ఆ రెండు ప్రాంతాల్లో ఇప్పటి వరకూ ప్రభుత్వం విద్యుత్, నీరు, రోడ్లు వంటి ఎటువంటి మౌలిక వసతులూ కల్పించలేదు. దీంతో 10 శాతం లబ్ధిదారులు కూడా ఆ ప్రాంతాల్లో గృహాలను నిర్మించుకోలేదు. దీనికి తోడు ఒరిజినల్ పట్టాలు హౌసింగ్ కార్పొరేషన్ దగ్గర ఉండిపోవడంతో వారికి ఆ స్థలాలపై పూర్తి హక్కులు కూడా లేకుండా పోయాయి. తరువాత వచ్చిన టిడిపి ప్రభుత్వం వాటిపైన దృష్టి సారించలేదు. ఇప్పుడున్న వైసిపి ప్రభుత్వం కూడా ఆ ప్రాంతాల వైపు చూడకపోవడంతో లబ్ధిదారులు రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోని రుద్రవరంలో పట్టాలివ్వడం పట్ల కూడా లబ్ధిదారుల నుంచి అసహనం వ్యక్తమవుతోంది.

భారాలకు వ్యతిరేకంగా పోరాటం

- విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజలపై భారాలు వేసే పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్‌లో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్, తాడాట, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం డివైఎఫ్ఐ స్పోర్ట్స్ జిల్లా కన్వీనర్ వి.శంకర్, ఐద్వా వార్డు కార్యదర్శి ఎం.కుమారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐద్వా సీనియర్ నాయకులు, న్యాయవాది పి.నిర్మల , సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, మాజీ కార్పొరేటర్ టి.రాముడు మాట్లాడారు. ఐక్యత కొరకు ఆటలు యువతమైత్రికి బాటలు అనే నినాదంతో గత 40 సంవత్సరాలుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందిరా గాంధీ నగర్‌లో ఎక్కడా లేని విధంగా కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందని తెలిపారు. సంక్రాంతి పండగ సంతోషంగా జరుపుకుందామంటే కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి నిర్ణయాల వల్ల ప్రజలపై విపరీతమైన మోయలేని భారాలు వేశారన్నారు. పెట్రోలు , డీజిల్, గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు, ఆర్‌టిసి, కరెంటు బిల్లులు ఇంటి పన్నులు చెత్త పన్ను ట్రాఫిక్ పోలీసులు విధించే పన్నులు ప్రజలు ఎన్ని భరించాలని ప్రశ్నించారు. పెరిగిన నిరుద్యోగం, పేదరికం వెంటాడుతుంటే ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవడానికి అవకాశం ఎక్కడుందని ప్రశ్నించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం 2023 నూతన సంవత్సరంలో నాలుగువేల మంది పెన్షన్లను తొలగించిందని అన్నారు. అందుకే ప్రజలందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం.భాస్కర్ మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ మాట తప్పారని వారి నిర్ణయాల వల్ల కోట్లాదిమంది ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ బాషా, నాయకులు విక్రమ్, విజయ్ కిరణ్ టీఎల్ఎఫ్ కార్యదర్శి జె.కిరణ్మయి, ఐద్వా జిల్లా నాయకురాలు పిఎస్.సుజాత, నగర నాయకులు సావిత్రి, శిరీష, పిఎన్ఎమ్ నాయకురాలు పి.నోమేశ్వరి, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్,సాయి ఉదయ్ ,కెవిపిఎస్ నగర నాయకులు ఎస్.రోశయ్య ,డేవిడ్, రాజు,మద్దిలేటి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

18న నరసింహయ్య 4వ వర్థంతి సభ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సిపిఎం కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత టి. నరసింహయ్య నాల్గవ వర్థంతి సభ ఈనెల 18న బుధవారం సాయంత్రం ఐదు గంటలకు కార్మిక కర్షక భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. టి. నరసింహయ్య కర్నూలు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో ఆరు దశాబ్దాల పాటు అవిరామంగా కృషి చేశారన్నారు. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద ,అతివాద చీలికల తర్వాత సిపిఎం పార్టీకి జీవం పోశారన్నారు. కమ్యూనిస్టు దిగ్గజాలు అటు ఇటు పోగా జిల్లాలో మిగిలిన కొద్ది మందితో కలిసి సిపిఎంను నిలబెట్టారన్నారు. 1970 వ సంవత్సరంలో కొద్దిమందితో నరసింహయ్య పునః ప్రారంభించిన సిపిఎం నేడు జిల్లాలోని అన్ని మండలాలకు విస్తరించిందన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పక్షాన అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఉద్యమ నిర్మాణానికి తోడ్పడ్డారు. అర్థశాస్త్ర అధ్యాపకుడిగా ,మార్క్సిస్టుశ్రేణులకు రాష్ట్రమంతా సుపరిచితులు. కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి రైతు సంఘం, పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించారు. 1970లో ఆయన నాటిన సిపిఎం మొక్క నేడు జిల్లా అంతట శాఖోప శాఖలుగా విస్తరించి రైతులు, కూలీలు కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, మైనార్టీలు, దళితులు, వృత్తిదారులు ఇలా అన్ని వర్గాల సామాజిక తరగతులను సమీకరించి పాలకులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు కేంద్రంగా సిపిఎం అభివద్ధి చెందిందన్నారు. దీనికి అంతటికి నరసింహయ్య చేసిన కృషి, చూపిన పట్టుదల కొత్త తరాన్ని రాజకీయంగా తీర్చిదిద్దేందుకు, అర్థశాస్త్ర అధ్యాపకుడిగా ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈనెల 18న కెబిభవన్‌లో జరుగు వర్థంతి సభకు ఆయన అభిమానులు, పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, బంధువులు అందరూ వర్థంతి సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆటలు

- ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆటలు ఉపయోగపడతాయని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. ఆదివారం 23వ వార్డు శ్రీరాంనగర్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ, కెవిపిఎస్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ఉదయము 9 గంటలకు పురుషులకు, బాలికలకు రన్నింగ్ రేస్, స్లో సైకిల్ పోటీలు జరిగాయి. వార్డు డివైఎఫ్ఐ సెక్రటరీ ఆర్.భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ పోటీల ప్రారంభానికి ప్రముఖ వైద్యులు ఇఎన్‌టి స్పెషలిస్టు డాక్టర్ ఎం. మహేంద్ర కుమార్, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్, రోశయ్య, కెవిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరయ్య పోటీలను ప్రారంభించారు. డాక్టర్ ఎం.మహేంద్ర కుమార్ మాట్లాడుతూ యువతి, యువకులు అన్ని రంగాల్లో ముందుండాలని క్రీడల వల్ల శరీర దారుఢ్యం ;ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. క్రీడలలో పాల్గొంటే వారి ప్రతిభను అందరికీ తెలుస్తుంది గొప్ప వారిగా గుర్తింపు వస్తుంది. క్రీడాకారులను ప్రభుత్వం గుర్తించి వారిని ప్రోత్సహించాలని కోరారు. మధ్యాహ్నం ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించారు. కెవిపిఎస్ వార్డు అధ్యక్ష కార్యదర్శులు పి.బాబురావు, వై.జాన్సన్ అధ్యక్షత వహించారు. ఉదయం రన్నింగ్ రేస్, స్లోసైకిల్‌లో 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన ముగ్గులపోటీలు, మ్యూజికల్ చైర్స్ లో 80 మంది పాల్గొన్నారు. ఈ పోటీలను తిలకించడానికి , బహిరంగ సభకు భారీగా హాజరయ్యారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్. శంకర్ శర్మ ,సిపిఎం జిల్లాకార్యదర్శి డి.గౌస్ దేశయ్, ఐద్వా జిల్లా నాయకురాలు ఇఎల్ఎస్. రత్నమ్మ, ఎస్. ఉమాదేవి గార్లు, సిపిఎం నగరకార్యదర్శివర్గసభ్యులు ఆర్.నరసింహులు , కె.వి.జనార్ధన్ రావు , గోల్డ్ షాప్ కె. రామకృష్ణ హాజరయ్యారు. డాక్టర్ శంకర్ శర్మ గారు మాట్లాడుతూ వార్డుప్రజలందరికీ సంక్రాంతిపండుగశుభాకాంక్షలు తెలిపారు. పజలు ఐక్యమత్యంతో కుల, మతాలకు, అతీతంగా సంబరంగా సంబరాలు జరుపుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రజలు ఆరోగ్య విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని, గుర్తించలేని విష జ్వరాలు వైరస్లు , వస్తున్నాయని, ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అంటే అన్ని పంటలు ఇళ్లకు వచ్చి పిండి వంటలు చేసుకుని సంతోషంగాఉండాల్సిందన్నారు. బిజెపి , వైసిపి ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించకుండా వలసలు పోతున్న పట్టించుకోకుండా పనులు లేక ఆకలితో అల్లాడుతుంటే దుర్మార్గంగా ప్రజలపైన భారాలేయడమేపనిగా పెట్టుకుని పెట్రోలు, డీజిల్, గ్యాస్, కరెంటుచార్జీలు, ఆర్టీసీచార్జీలు ఇంటిపన్నులు, చెత్తపన్నులు పెంచారన్నారు. యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నాయన్నారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలి

సిఐటియు ,ఐద్వా ,డివైఎఫ్ఐ, కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించి ప్రతి వార్డులో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని సిఐటియు, ఐద్వా, కెవిపిఎస్, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. 32వ వార్డు ముజఫర్ నగర్‌లో రెండు ప్రాంతాల్లో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, నగర ఉపాధ్యక్షులు కె.సుధాకరప్ప , సహాయ కార్యదర్శి కె . ప్రభాకర్, కెవిపిఎస్ నాయకులు ఎంసి.ఆనందు, ఐద్వా నాయకులు ఎస్.ఓబులమ్మ, కె.దానమ్మ ఆటల పోటీలను ప్రారంభించారు. మహిళలకు ముగ్గుల పోటీలు తాడాట, మ్యూజికల్ ఛైర్స్, యువకులకు కుప్పిగంతులు రన్నింగ్ రేస్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ యువతీ యువకుల్లో క్రీడాకారుల ప్రతిభను బయటకు తీయాలంటే ఇలాంటి ఆటల పోటీలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడంలో బడ్జెట్ కేటాయింపులలో పూర్తిగా వెనుకబడిందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ప్రతి వార్డులో ఒక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి క్రీడల ద్వారా యువతీ యువకులకు ప్రోత్సాహం ఇస్తూ ప్రభుత్వం అన్ని విధాలుగా వారిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఇవి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.విజేతలకు బహుమతులను అందజేశారు. ఆటో యూనియన్ నాయకులు బి.అయ్యస్వామి, జి.దేవేంద్ర, ఆర్.సునీల్, శ్రావణ్ కుమార్, కె.సురేష్, ఐద్వా నాయకురాలు నాగేశ్వరమ్మ, శారదమ్మ, కన్యక సాలమ్మ, ఈశ్వరమ్మ, సువార్త ,మద్దమ్మ ముగ్గుల పోటీలు న్యాయ నిర్ణేతలుగా వెంకటేశ్వరమ్మ,రాఘవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిహెచ్.సాయిబాబా

ఆటలు ఐక్యతను పెంచుతాయి : డిఎస్‌పి

ప్రజాశక్తి- సి బెళగల్

ఆటల పోటీలు ప్రజల మధ్య ఐక్యను పెంచుతాయని సిఐడి డిఎస్‌పి శ్రీనివాసులు తెలిపారు. గతంలో సి.బెళగల్ ఎస్ఐగా పి.శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టి శాంతిభద్రతలను అదుపులో ఉంచారు. తిరిగి 25 ఏళ్లకు డిఎస్‌పిగా ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను ప్రదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన వస్తున్నారని తెలిసి బెళగల్ లో ఆయా పెద్దలు ఈరన్న గౌడ్, బసవయ్య, చిన్న మునెప్ప, వసుందరమ్మ, నూరా, పేమర బీమన్న తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గతంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుని స్మరించుకొని సన్మానం చేశారు. డిఎస్‌పి కంభదహాల్‌కు చేరుకోగానే అక్కడి గ్రామస్తులు ఊరేగింపుగా బ్రహ్మరథం పట్టారు. అక్కడ 100 మంది ముగ్గుల పోటీల్లో పాల్గొనగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్పుపై ఆ పోలీస్ ఆఫీసర్ హర్షం వ్యక్తం చేశారు.

డిఎస్‌పిని సన్మానిస్తున్న స్థానికులు

జీతాలు ఇవ్వక పోతే ఆందోళన ఉధృతం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ దురుసుతనాన్ని, కార్మిక వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన సుర్జీత్ భవన్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ నాయకులు విజయ్, రాజశేఖర్, రాజగోపాల్, ఖాజాబాషా, మహమూద్, అక్బర్ అలీ మాట్లాడారు. కార్మికుల పట్ల కమిషనర్ వైఖరిని ఖండించారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో రెడ్డి ఏజెన్సీ ద్వారా స్వచ్ఛంద్ర క్లాప్‌లకు డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు పెండింగ్ లో పెట్టారన్నారు. 1సంవత్సరం పూర్తి అయినా ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయకపోగా వారి జీతాలలో నుండి డబ్బులు కట్ చేసి మోసం చేస్తున్నారన్నారు. వారాంతపు సెలవులు అమలు చేయకుండా ఏజెన్సీ కార్మికులను మోసం చేస్తున్నా.. ఏజెన్సీ ఇచ్చే కాసులకు కక్కుర్తి పడిన అధికారులు, కార్మికుల జీతాలు, వారి ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా, కనికరించలేదన్నారు. కార్మికులు గతిలేని పరిస్థితులలో ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ అధికారులకు, ఏజెన్సీ వారికీ తెలియపరచి క్లాప్ ఆటోలను బంద్ చేసి కూర్చున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన కమిషనర్ పోలీసులతో వచ్చి పండగ పూట కూడా జీతాలు లేక పస్తులున్నా కార్మికులను డ్యూటీలో నుండి తీసివేస్తామని కార్మికులను భయపెట్టి, ఇప్పుడు ఈ క్షణం డ్యూటీ ఎక్కకపోతే మిమ్ములను డ్యూటీ నుండి తొలగిస్తానని జీతాల విషయం నన్ను అడిగితే నా టార్చర్ ఏంటో చూపిస్తానని క్లాప్ డ్రైవర్లపై దురుసుగా ప్రవర్తించి, భయపెట్టి డ్యూటీకి పంపారన్నారు. కార్మికులకు రెండు నెలల జీతాలు ఇచ్చామని పండగపూట జీతాలు ఇచ్చినందుకు కార్మికులు సంతోషంగా డ్యూటీలోకి వెళ్లారని మిగిలిన సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చామని వే 2 న్యూస్ కు స్టేట్ మెంట్ ఇవ్వడం దారుణమన్నారు. ఐఎఎస్ ఆఫీసర్‌గా ఇట్లాంటి అబద్ధాల న్యూస్‌లు చెప్పడం, చట్టాలు అమలు చేయకపోవడం, ఒక నియంతలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తాలు వెంటనే ఇప్పించకపోతే నగరంలో ఉన్న ఇతర కార్మికులను కూడా క్లాప్ డ్రైవర్లకు అండగా కూడగట్టి పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

కర్నూలు కమిషనర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : జీతాలు అడిగితే కార్మికులను బెదిరించే కర్నూలు నగర కార్పొరేషన్ కమిషనర్ భార్గవ్‌తేజ్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కర్నూలు నగర కార్పొరేషన్‌లో గత నాలుగు నెలల నుండి జీతాలు లేక స్వచ్ఛ్ ఆంధ్ర క్యాప్ డ్రైవర్లు అనేక అవస్థలు పడుతున్నారని, జీతాల సమస్య పరిష్కారం చేయకుండా నిరసన తెలిపితే కమిషనర్ బెదిరించడం సరైన పద్ధతి కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు నెలల నుండి జీతాలు లేకుండా ఆటో కార్మికుల కుటుంబాలు అనేక అవస్థలు పడుతున్నారని, కనీసం సంక్రాంతి పండుగ సందర్భంగానైనా జీతాలు ఇస్తారని, ఆటోలు నిలబెట్టి మాకు జీతాలు ఇవ్వండని అడగడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. యూనియన్ల దగ్గరికి వెళ్తే మీతో మాట్లాడేది లేదని బెదిరించడం, పోలీసులను తీసుకుని వచ్చి కార్మికులపై ఒత్తిడి తీసుకురావడం సరైన పద్ధతి కాదని అన్నారు. నగరంలో ఈ కమిషనర్ వచ్చిన తర్వాత ఒక నియంతలాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైఖరి కర్నూలు నగర కార్పొరేషన్ ఏర్పడినప్పుడి నుండి ఏ కమిషనర్ కూడా అనుసరించలేదన్నారు. ఒక ఐఎఎస్ అధికారిగా కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించాల్సింది పోయి వెట్టిచాకిరి చేయండని, మీరు చేయకపోతే వేరే వర్కర్లను పెట్టి నడిపిస్తామని బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు. ःఅందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ కమిషనర్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇక్కడ నుండి బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అబద్ధాలకోరు, ప్రజా వ్యతిరేకి కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా భార్గవ తేజను తొలగించాలన్నారు.

రైతన్న డైరీని ఆవిష్కరించిన కెడిసిసిబి సిఇఒ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రైతన్న నూతన సంవత్సరం డైరీని కెడిసిసి బ్యాంక్ సిఇఒ రామాంజనేయులు సోమవారం కెడిసిసి బ్యాంక్ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్, రబి సీజన్లో రైతులకు రూ.650 కోట్ల రుణాలు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో కర్నూలు జిల్లా సహకార బ్యాంకు మొదటి స్థానంలో ఉన్నదని, అన్ని జిల్లాల కన్నా కర్నూలు బ్యాంకు రైతులకు రుణాలు ఇవ్వడంలో, వసూలు చేయడంలో అగ్రభాగాన ముందున్నదన్నారు. ఒక్క ఆలూరు ప్రాంతం మినహా మిగతా ప్రాంతంలో తీసుకున్న అప్పులు సక్రమంగా చెల్లిస్తున్నారని అన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో సొసైటీని కంప్యూటరీకరణ చేస్తామన్నారు. రైతులు సొసైటీలలో డబ్బులు చెల్లిస్తే నేరుగా వారి ఖాతాలకు జమా అవుతాయని, దీనివల్ల పారదర్శకత పెరుగు తుందని అన్నారు. రానున్న రోజులలో విస్తారంగా రుణాలు ఇస్తామన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం మాట్లా డుతూ సహకార బ్యాంకు రైతులకు పంట తోటలకు, వ్యవసాయ పరికరాలకు రుణ వసతి పెంచాలని, రైతు లేనిదే రాజ్యం లేదని, సులభంగా రుణ వసతి కల్పించాలన్నారు. కష్టించే రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిపిఐ నగర కార్యదర్శి పి.కృష్ణారెడ్డి , సిపిఐ నగర కార్యదర్శులు మహేష్, డంబోలం శ్రీనివాసులు , బాబయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.



రైతు డైరీని ఆవిష్కరిస్తున్న కెడిసిసిబి సిఇఒ , తదితరులు

ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌ను సన్మానిస్తున్న 10వ వార్డు నాయకులు

గడప వద్దకే సంక్షేమం : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జగనన్న పాలనలోనే ప్రతి గడప వద్దకు సంక్షేమం నడుచుకుంటూ వస్తోందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్‌అన్నారు. కర్నూలు నగరంలోని 10వ వార్డు 25వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా అందరికి మంచి చెయ్యాలనే ఆలోచనతో సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి కూడా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు సంతోషాన్ని కలిగించిందన్నారు. ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వారికీ ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.స్థానిక నాయకులు 10వ వార్డు కార్పొరేటర్ యూనుస్ బాషా, డాక్టర్ రేహన్ అలీఖాన్, పర్వేజ్‌ఖాన్, నజీర్ అలీఖాన్, నూరుల్లాహ్ ఖాద్రి సాహెబ్, సోహైల్ బాబా, స్థానిక వార్డు నాయకులు మెప్మా ఆర్‌పి సచివాలయం సిబ్బంది విద్యుత్ సిబ్బంది మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శరీన్ నగర్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేసిన కాటసాని, బి వై .రామయ్య

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకుని కల్లూరు అర్బన్ శరీన్ నగర్లో కార్పొ రేటర్ సంగాల సుదర్శ న్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మహిళ లకు ముగ్గుల పోటీలను నిర్వ హించారు. ముఖ్య అతి థులుగా హాజరైన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బి వై రామయ్య విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రామలక్ష్మి ఎల్ఇడి టీవీ అందుకున్నారు. రెండో బహుమతి అరుణకుమారి కుట్టుమిషన్, మూడో బహుమతి సరస్వతి గ్రైండర్, నాలుగో బహుమతి నాగలక్ష్మిమిక్సీ, ఐదవ బహుమతి జానకిసీలింగ్‌ఫ్యాన్ అందుకున్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంతరెడ్డి, జయ రాముడు, గాజులశ్వేతారెడ్డి, లక్ష్మిరెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ జి.శివశంకర్‌రెడ్డి, వేణుగోపాల్, నాలుగవ పట్టణ సిఐ శంకరయ్య, వార్డు నాయకులు పెద్దలు నాగమద్దిలేటి, తిరుమల్‌గౌడ్, భూపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, రత్నం, రాజు, ఎరుకల శేఖర్, హేమలత, హుస్సేన్‌ఆలం, మక్కాబి, కుమ్మరి సోమేశ్ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ఇస్తున్న అతిథులు

మొరాయించిన బస్సు..

- అవస్థలు పడిన ప్రయాణికులు

ప్రజాశక్తి - ఆదోని

ప్రయాణం మధ్యలో ఆగిన ఆర్‌టిసి బస్సు

అధికారుల నిర్లక్ష్యం కారణంగా సకాలంలో మరమ్మతులకు నోచుకోలేక ఆర్‌టిసి బస్సులు గమ్యానికి చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఆదోని ఆర్‌టిసి డిపో పరిధిలో 120 బస్సులను వివిధ రూట్లలో నడుపుతున్నారు. హైదరాబాద్, కర్నూలు, ఆలూరు, కోసిగి, కౌతాళం, ఉరుకుంద, హోళగుంద, ఇతర దూర ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నామని అధికారులు చెబుతున్నారు. కండిషన్ లేని బస్సులతో గమ్యం చేరుకోవాలంటేనే అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ఆదోని పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ నుంచి కోసిగి, ఉరుకుంద, కౌతాళం ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆదోని డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ నుంచి కోసిగి వెళ్తుండగా మార్గ మధ్యంలో గ్లోబల్ ఫ్యాక్టరీ వద్ద గేర్ బాక్స్‌లో ఏదో లోపం కారణంగా బస్సు నడిరోడ్డుపై నిలిచి మొరాయించిందని ప్రయాణికులు పేర్కొన్నారు. టిక్కెట్ కొని కూడా మధ్యలో దిగి చేసేది లేక ఆటోల్లో ఊళ్లకు ప్రయాణం చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఆర్‌టిసి బస్సులపై దృష్టి సారించి కండిషన్ ఉన్న బస్సులను నడపాలని కోరుతున్నారు.

ప్రభుత్వ పరమైనా తీరని సమస్యలు

నష్టాల్లో ఉన్న ఆర్‌టిసిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఉద్యోగులు హర్షించారు. సంస్థ మరింత పురోగతి చెందుతుందని ఉద్యోగులు భావించారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మూడేళ్లు గడిచినా ఎలాంటి మార్పు కనపడకపోవడంతో ప్రస్తుతం ఉద్యోగులు నిరుత్సాహానికి గురవుతున్నారు. మెయింటినెన్స్, మరమ్మతుల కోసం ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో నిధులు రాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మరమ్మతుల కోసం, సామగ్రి కొనుగోలు కోసం అధికారులు మొగ్గు చూపకపోవడంతో బస్సులు ఎలా కండిషన్‌లో నడుస్తాయని ఉద్యోగ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కొత్తగా బస్సులు కొనుగోలు చేసి కండిషన్ లేని బస్సుల మరమ్మతుల కోసం సామగ్రి కొనుగోలు చేయాలని కోరుతున్నారు. ప్రజా రవాణా సంస్థ ఆర్‌టిసిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఆర్‌టిసిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని ఉద్యోగులు చెబుతున్నారు.

ప్రశ్నించే గొంతుకలను గెలిపిద్దాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజా సమస్యలపై ప్రజా గొంతుకలుగా ప్రశ్నించే వారిని ఎమ్మెల్సీగా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కోరారు. సోమవారం పట్టణంలోని ఎన్‌జిఒస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బసవరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న రాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి.రంగన్న, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయి, గిడ్డయ్య మాట్లాడారు. మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాడే తత్వమున్న కత్తి నరసింహారెడ్డిని, పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. యుటిఎఫ్, ఎస్‌టియు, సిపిఎ, సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆలూరు : ప్రజా సమస్యలపై ప్రజా గొంతుకలుగా ప్రశ్నించే వారిని ఎమ్మెల్సీగా గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. జ్యోతిబసు భవన్‌లో ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.హనుమంతు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకున్న వారందరికీ అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యావంతులు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు, నిత్యం ప్రజా ఉద్యమాల్లో ఉంటూ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత మూడున్నర ఏళ్లుగా విద్యారంగంలో అనేక సమస్యలు, సంక్షోభాలు ఎదురయ్యాయని తెలిపారు. యూనివర్సిటీలకు నిధులు కేటాయించడంలో, నియామకాలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అధికార పక్షం కావడంతో సమస్యలను పరిష్కరించే బాధ్యత అటుంచి కనీసం సమస్యలను గుర్తించలేని స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ ఫలితాలు, కరోనా కాలంలో ఆన్‌లైన్ క్లాసుల పేరిట విద్యార్థుల అటెండెన్స్ తీసుకొని వేల మంది విద్యార్థులను డిటెన్షన్ చేస్తుంటే నోరు మెదపలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. గత ఐదేళ్లుగా రాయలసీమ సమస్యలపై చట్టసభల్లో కనీసం ఒక్కరోజు కూడా మాట్లాడలేదన్నారు. పాఠశాలల విలీనం జరుగుతున్నా, నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్‌పై నిరసనలు చేపట్టినా, రాయలసీమ జలాల సాధన కోసం, కరువు జిల్లా వ్యవసాయ పరిస్థితులపై కూడా స్పందించలేదని తెలిపారు. గతంలో గేయానంద్ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కడప ఉక్కు పరిశ్రమ, ప్రభుత్వాస్పత్రి వైద్యం, ప్రత్యేక హోదా కోసం, రాయలసీమ హక్కులు, సాగు నీటి కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విలీనాన్ని తీసుకొస్తే చట్టసభల్లో పోరాడింది కేవలం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనని చెప్పారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పిడిఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థులుగా బరిలో దిగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతాయని అన్నారు. సిపిఐ నాయకులు భూపేష్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఖాసీం, సురేష్, ఎస్‌టియు నాయకులు నాగరాజు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు కృష్ణ, వెంకటేష్, బాలకృష్ణ, రంగస్వామి, ఈరన్న, మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

ఆలూరులో మాట్లాడుతున్న రాధాకృష్ణ

రంగురంగుల కాంతులతో ముస్తాబైన వీధులు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ప్రధాన రోడ్లు సుందరంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. రంగురంగుల కాంతులు ఉండే వీధి దీపాలు ఏర్పాటు చేశారు. రోడ్డు మధ్య డివైడర్లు ఏర్పాటు చేసి అందులో పూల మొక్కలు పెంచి, ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాటు చేశారు. ప్రధాన రోడ్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో ఆ విధులన్నీ రంగురంగుల కాంతులతో కనులవిందుగా మారాయి. విద్యుత్ స్తంభాలకు నీలం రంగు విద్యుద్దీపాలు ఏర్పాటు చేయడంతో అధికార పార్టీ జెండా రంగును మరిపిస్తుందని పలువురు విమర్శించారు.

గుండెపోటుతో రైతు మృతి

ప్రజాశక్తి-ఆలూరు

మండలంలోని అంగస్కల్ గ్రామానికి చెందిన రైతు అరికెర శ్రీనివాసులు (52) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. బంధువుల వివరాల మేరకు... ఉదయం పొలానికి వెళ్లిన శ్రీనివాసులుకు గుండెనొప్పిగా ఉండడంతో ఇంటికి వచ్చారు. నొప్పి ఎక్కువ కావడంతో బంధువులు, గ్రామస్తులు అంబులెన్స్‌లో ఆలూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతునికి భార్య లక్ష్మీ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు, గ్రామస్తులు కోరారు.

విద్యార్థి ఉద్యమ ధ్రువతార జార్జిరెడ్డి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - ఆదోని

విద్యార్థి ఉద్యమ ధ్రువతార జార్జిరెడ్డి అని పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షులు ఖాదర్ కొనియాడారు. సోమవారం పట్టణంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో జార్జిరెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'జీనా హై తో మర్ నా సీఖో.. కదమ్ కదమ్ పర్ లడ్ నా సీఖో' అని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చిన మహాధీరుడు జార్జి రెడ్డి అని కొనియాడారు.

క్రీడాకారుల వెలికితీతకు జిల్లా స్థాయి పోటీలు

- కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు

ప్రజాశక్తి - ఆస్పరి

గెలుపొందిన జట్లకు బహుమతి అందజేస్తున్న నాయకులు

గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు, భారత్ గ్యాస్ ఏజెన్సీ మల్లికార్జున్ రెడ్డి, అడ్వకేట్ పార్థసారథి రెడ్డి తెలిపారు. ఆదివారం సంక్రాంతి పండగ సందర్భంగా ఆస్పరిలో పోటీలు నిర్వహించారు. గ్రామ యూత్ ప్రకాష్, వీరేష్, అక్బర్, సందీప్ ఆధ్వర్యంలో 16 రోజుల పాటు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో దాదాపు 30 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ ఇంద్రనగర్, ఆదోని షరీఫ్ లెవెన్ జట్ల మధ్య పోటాపోటీగా సాగింది. ఇంద్రనగర్ టీం ప్రథమ స్థానంలో నిలవగా, ఆదోని షరీఫ్ లెవెన్ టీం ద్వితీయ స్థానంలో నిలిచింది. గెలిచిన జట్లకు కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సర్పంచి మూలింటి రాధమ్మ రూ.20 వేలు, ఆదోని జట్టుకు భారత్ గ్యాస్ ఏజెన్సీ మల్లికార్జున్ రెడ్డి రూ.10 వేలు అందజేశారు. యూత్ వెంకటేష్, మహానంది, రవి పాల్గొన్నారు.

విజేతగా బసాపురం విలేజ్ స్టార్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

బహుమతులు అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి ఆదేశాలతో సంక్రాంతి పండగ సందర్భగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వై.జయమనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదోని క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ టోర్నమెంట్‌లో మండలంలోని 104 బసాపురం విలేజ్ స్టార్ విజేతగా నిలిచింది. ఆదివారం వైసిపి యూత్ నాయకులు జై భీమ్ సాయిరామ్, ఆర్గనైజర్, సహారా క్రికెట్ క్లబ్ అధ్యక్షులు యాసిన్ బాష, లింగప్ప, నీలకంఠ చేతుల మీదుగా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును 104 బసాపురం స్టార్ జట్టు ఓపెనర్ బ్యాట్ మ్యాన్ రాజుకు అందజేశారు. కెప్టెన్ మంజునాథ్ స్వామి, వైస్ కెప్టెన్ యువరాజ్, సంజు, కృష్ణ, పవన్, ఈరన్న, హనుమేష్, బాష, నబీ, రాకేష్, రఘు, తిమ్మప్పకు ట్రోఫీ అందజేశారు. నిర్వాహకులు అజీమ్, చాంద్ బాష, నబీ, ఫయాజ్, చాంద్ పాల్గొన్నారు.

రమణీయం... రామలింగేశ్వరస్వామి రథోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని రాంపురం గ్రామంలో రామలింగేశ్వరస్వామి రథోత్సవం అత్యంత రమణీయంగా సాగింది. సోమవారం రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా ఆలయ ధర్మకర్త వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల నేతృత్వంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజారులు పవిత్ర తుంగభద్ర నది జలంతో శివలింగాన్ని నిర్మాల్యం చేశారు. అనంతరం పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. వెండి కవచాలతో ఉత్సవ మూర్తిని అలంకరించారు. అనంతరం అరటి ఆకులతో, విద్యుద్దీపాలతో అలంకరించిన కొయ్య రథోత్సవంపై రామలింగేశ్వరస్వామి ఉత్సవమూర్తిని ఉంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, అశేష జన వాహిని మధ్య వైభవంగా నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుంచే కాక పరిసర నియోజకవర్గాల నుంచి భక్తులు హాజరయ్యారు. హాజరయిన భక్తులకు రాంపురం రెడ్డి సోదరులు అన్నదానం ఏర్పాటు చేశారు. రథోత్సవంలో భాగంగా ప్రత్యేక వాహనంలో రాంపురం రెడ్డి సోదరులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభాగ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, యువ నేత ధరణీధర్ రెడ్డిలు అభిమానులకు అభివాదం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డీఎస్పీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

రథోత్సవంలో పాల్గొన్న రాంపురం రెడ్డి సోదరులు

భక్తులతో మంత్రాలయం కిటకిట

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో మంత్రాలయం కిటకిటలాడింది. సంక్రాంతి పండగ సందర్భంగా ఆదివారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పవిత్ర తుంగభద్ర నదిలో స్నానాలు చేసిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు బారులు తీరారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా శ్రీమఠం యాజమాన్యం చర్యలు తీసుకుంది. అన్నపూర్ణ భోజనశాలలో భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీతో పాటు పరిమళ ప్రసాద విక్రయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక షామియాన ఏర్పాటు చేశారు.

ఎమ్మిగనూరులో అప్పారావు సందడి

- ఎమ్మెల్యేను కలిసిన జబర్దస్త్ కమెడియన్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జబర్దస్త్ కమెడియన్ అప్పారావు ఎమ్మిగనూరులో సందడి చేశారు. సోమవారం గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామంలో 'పంచమాంకాలు' నాటక ప్రదర్శన నిమిత్తం ఆయన వచ్చారు. ఈ నాటకంలో ఆయన సుబ్బారావు పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రంగస్థలం నుంచి పౌరాణికం, బుర్రకథలు, సినిమాల్లో నటించి జబర్దస్త్, ఎక్స్‌ట్రా జబర్దస్త్‌లో నటించినట్లు తెలిపారు. జబర్దస్త్ షోలలో షకలక శంకర్ పరిచయం చేసి గుర్తింపు తెచ్చారని చెప్పారు. రచ్చ రవి, బుల్లెట్ భాస్కర్ తన ఇమేజ్‌ను ఇంకా పెంచారన్నారు. జబర్దస్త్‌లోకి రాకముందు 50 సినిమాల్లో నటించగా, తర్వాత 150 సినిమాల్లో నటించినట్లు తెలిపారు. జబర్దస్త్ షో పేరు, డబ్బుతో పాటు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిందని చెప్పారు. రాయలసీమతో తనకు ఎంతో అనుబంధం ఉందని, ఎమ్మిగనూరు ప్రాంతానికి మొదటిసారిగా వచ్చానని తెలిపారు. జబర్దస్త్ షోలో రోజాను వదిన అని పిలవడం తనకు ఎంతో గుర్తింపు తెచ్చిందని, మహిళలు ఆదరించారని చెప్పారు. తనకు తమిళ్ సినీస్టార్ రజినీకాంత్ మూవీలో నటించాల్సి ఉన్నా 16న ఇక్కడ ప్రదర్శనకు ఒప్పుకున్నందుకు వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో రజనీకాంత్ సినిమాలో అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘం నేత శేఖర్, మహేశ్వరయ్య, మహ లింగప్ప, మంజునాథ్, రత్నశ్రీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని సన్మానిస్తున్న అప్పారావు

ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని కలిసిన అప్పారావు

జబర్దస్త్ కమెడియన్ అప్పరావు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని కలిశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా కప్పి సన్మానించారు. కౌన్సిలర్ రాజారత్నం, వినయ్ కుమార్ రెడ్డి, మన్సూర్ బాషా, బజారి, ప్రభు, మహలింగ పాల్గొన్నారు.

వికలాంగులతో మాట్లాడుతున్న మనోజ్ రెడ్డి

వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని మల్లికార్జున స్కూలులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తనయుడు జయ మనోజ్ రెడ్డి ఆదివారం వికలాంగులకు ఐదు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవలను ప్రశంసించారు. దాతల సహాయ, సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, కార్యదర్శి వినోద్ జైన్ తెలిపారు. రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - ఆదోని

చదువుతోపాటు క్రీడా రంగంలో రాణిస్తే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన పోటీల్లో చివరికి ఎన్‌జిఒస్ కాలనీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతి అందజేశారు. విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకొని దేశ నిర్మాతలుగా ఎదగాలని కోరారు. నాయకులు గౌస్, గణేష్, పవన్, నాగరాజు, శివ, గౌతం పాల్గొన్నారు.

'క్రీడలను ప్రోత్సహించాలి'

ఆస్పరి : యువత క్రీడలపై ఆశక్తి చూపేలా ప్రోత్సహించాలని గ్రామ సేవా సమితి సభ్యులు రాఘవేంద్ర, రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఆస్పరి సచివాలయం దగ్గర సంక్రాంతి సందర్భంగా జూనియర్ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో పొందే ఆనందం మరెక్కడా దొరకదని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన కిల్లర్ కింగ్స్, బజరంగ్ దళ్ బాయ్స్ జట్లకు కప్ అందజేశారు. ఆర్గనైజర్లు మహేష్, అరవింద్, హేమంత్, నరసప్ప, నరసింహ, రాజు, రవి, సాయి పాల్గొన్నారు.

విద్యతోనే గౌరవ, ప్రతిష్టలు

- కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలి
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయి
- ఘనంగా కోటకొండలో సంక్రాంతి సంబరాలు...

ప్రజాశక్తి - దేవనకొండ

బహుమతులు అందజేస్తున్న ముఖ్యఅతిథులు

విద్యతోనే గౌరవ, ప్రతిష్టలు లభిస్తాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్‌దేశాయి తెలిపారు. మండలంలోని పి.కోటకొండ గ్రామంలో సంక్రాంతి సంబరాలను గ్రామస్తులతో కలిసి ప్రజాసంఘాలు నిర్వహించాయి. సోమవారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, రైతుసంఘం, వ్యకాస, సిఐటియు ఆధ్వర్యంలో కరాటే, కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. బహుమతుల ప్రదానోత్సవానికి దేవనకొండ ఎస్ఐ భూపాలుడు, కర్నూల్ త్రీ టౌన్ ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయి, వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీర శేఖర్‌లు పాల్గొని బహుమతులు అందజేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి సంజన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతు కష్టానికి ఫలితం వచ్చే సమయంలో సంబరాలతో, సంతోషాలతో కూడిన పండగనే సంక్రాంతి అని తెలిపారు. ఈ స్ఫూర్తితో అందరూ కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వెనుకబడిన ప్రాంతాల్లో నిరక్షరాస్యత వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. అందరూ పిల్లలను చదివించుకునేందుకు చొరవ చూపాలని కోరారు. చదువు ద్వారా విజ్ఞానం, జీవనోపాధి, సమాజానికి సేవ చేయడం, సత్ప్రవర్తన వస్తాయని తెలిపారు. అందరూ చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అందుకు అవసరమైన సహాయాన్ని ఎల్లవేళలా అందిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు, ఆటల పోటీల ద్వారా ఐక్యత సాధిస్తారని పేర్కొన్నారు. క్రీడల్లో, జీవితంలో పోటీతత్వం ఉండాలని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. నేటి ఓటమి రేపటి విజయానికి నాంది కావాలని పేర్కొన్నారు. కరాటే శిక్షణ పొందిన బాలురు, యువకులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మూడురోజులుగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు అతిథులు, గ్రామ పెద్దలు, యువకులు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు గురుశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, లోకేష్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, గ్రామ పెద్దలు విజయకుమార్, హనుమంతు రెడ్డి, సర్పంచి లింగన్న, ఆలంకొండ వెంకటేష్, రంగస్వామి, సిఐటియు నాయకులు సుభాన్, రఫీ, గోవిందు, మల్లి, రాముడు, హుస్సేన్, లక్ష్మణ స్వామి, అల్లీపీరా, కౌలుట్లయ్య, డివైఎఫ్ఐ నాయకులు ఓంకార్, మహబూబ్ బాషా, నాగరాజు, శ్రీకాంత్, శివ రాముడు, షకీల్, శివ, రామాంజి, మిన్నెల్లా పాల్గొన్నారు.

శివ కుమార్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం

- సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి

ప్రజాశక్తి - కోతాళం

శివకుమార్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి తెలిపారు. సోమవారం కౌతాళంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. శివకుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శివకుమార్ గౌడ్‌ను హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శివకుమార్ గౌడ్ కుమారుని పేరుపై ఎల్ఐసిలో రూ.లక్ష డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు రాముడు, హనుమంతు, వెంకట్ రెడ్డి, ఈరన్న, శ్రీనివాసులు, మహబూబ్, నబి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

నిరసన తెలుపుతున్న మహిళలు

తాగునీటి కోసం బిందెలతో నిరసన

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని మొట్టి వీధిలో తాగునీటి కోసం సోమవారం మహిళలు బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడారు. తమ వీధిలో నాలుగు రోజులకోసారి నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. అది కూడా తెల్లవారుజామున 4 నుంచి 6 గంటల వరకు వేచి ఉంటే 4, 5 బిందెల కంటే ఎక్కువ దొరకడం లేదని చెప్పారు. ఆ నీటితో నాలుగు రోజుల వరకు ఎలా గడపాలని ప్రశ్నించారు. వ్యవసాయ కూలి పనులు చేసుకుంటే తప్ప కుటుంబాలు గడవని తాము తాగునీటి కోసం కొన్నిసార్లు కూలి పని వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. నీరు పుష్కలంగా ఉన్న చలికాలంలోనే పరిస్థితి ఇలా ఉంటే రానున్న వేసవిలో ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, సంబంధిత సిబ్బంది స్పందించి మొట్టి వీధిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కాటికాపరులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి : కెజిబిఎస్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మాట్లాడుతున్న నాయకులు

కాటికాపరులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం (కెవిపిఎస్) నాయకులు కోరారు. సోమవారం పట్టణంలో తిక్కస్వామి దర్గా దగ్గర హరిశ్చంద్ర ఘాట్ వద్ద కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం సమావేశం నిర్వహించారు. పట్టణ కమిటీ నాయకులు యువరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.తిక్కప్ప, పట్టణ అధ్యక్షులు కెకె.అంజి మాట్లాడారు. శ్మశానంలో గుంతలు తీసే కాటికాపురులందరినీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉపాధి ఇవ్వాలని కోరారు. ప్రతి శ్మశానంలోనూ మరణ ధ్రువీకరణ నమోదు చేసుకునేందుకు మరో ఇద్దరిని ఉద్యోగులుగా నియమించాలని తెలిపారు. వృత్తి పరికరాలు, రక్షణకు అవసరమైన పరికరాలు ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్మశానంలో వృత్తి చేసే వారందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. కమిటీ సభ్యులు శివరాం, బజారి, లక్ష్మన్న, ఉదయ్, బన్నీ, జయరాం, సుధా బాబు, వీరన్న పాల్గొన్నారు.

గుర్రాన్ని ఢీకొన్న బైక్

- వ్యక్తి మృతి.. గుర్రం కూడా...

ప్రజాశక్తి-ఆలూరు

మృతుని కుమార్తెకు రూ.10 వేలు అందజేస్తున్న జడ్‌పిటిసి

మండలంలోని హులేబీడు గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి గుర్రాన్ని బైక్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఎం.రామాంజనేయులు (22) అక్కడక్కడే మృతి చెందారు. గుర్రం కూడా మృతి చెందింది. మృతుని బంధువుల వివరాల మేరకు... తుంబలబీడు గ్రామానికి చెందిన శకుంతలమ్మ, కీర్తిశేషులు ఈరన్న దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ఎం.రామాంజనేయులుకు ఏడాది క్రితం పెద్దహోతూరు గ్రామానికి చెందిన సుశీలతో వివాహం అయింది. వీరికి ఉన్న రెండెకరాల పొలాన్ని పండించుకుంటూ, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రామాంజనేయులు దంపతుల ఏడాది కుమార్తె ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆలూరు ఆస్పత్రికి బైక్‌పై వెళ్లారు. తిరిగి గ్రామానికి వస్తుండగా హులేబీడు గ్రామ సమీపంలో మారెమ్మ గుడి దగ్గర దర్గాకు చెందిన గుర్రం బైక్ ఢీకొట్టింది. రామాంజనేయులు, గుర్రం అక్కడక్కడే మృతి చెందారు. భార్య సుశీల, కుమార్తెకు గాయాలయ్యాయి. వారిని ఆలూరు ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యులు ఆదోని ఆస్పత్రికి రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి పెద్ద దిక్కు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

- మంత్రి సోదరుడు శ్రీనివాసులు, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి

బైక్ ప్రమాదంలో మృతి చెందిన రామాంజనేయులు కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు తెలిపారు. సోమవారం గుమ్మనూరు శ్రీనివాసులు, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి వేర్వేరుగా రామాంజనేయులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి గుమ్మనూరు శ్రీనివాసులు రూ.15 వేలు, జడ్‌పిటిసి విరుపాక్షి రూ.10 వేలు అందజేశారు. మండల కన్వీనర్ వీరేష్, గ్రామ పెద్దలు మల్లికార్జున, లక్ష్మన్న పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - హాలహార్వి: మండలంలోని హర్థగేరి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. చింతకుంట సొసైటీ ఛైర్మన్ శ్రీనివాసులు, సర్పంచి గురుదాస్ రెడ్డి, కర్ణ ఆధ్వర్యంలో గ్రామ యూత్ ఎస్.పరశురాం, సుధాకర్‌లు రెండు రోజుల పాటు పోటీలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఎర్రంగలి (కర్ణాటక), హర్థగేరి జట్లు పోటా పోటీగా తలపడ్డాయి. ఎర్రంగలి జట్టు విజేతగా నిలిచింది. రన్నర్‌గా హర్థగేరి, మూడో స్థానంలో తమ్మరాల్లి నిలిచాయి. గెలిచిన జట్లకు చింతకుంట సొసైటీ ఛైర్మన్ శ్రీనివాసులు రూ.15 వేలు, రెండో బహుమతి రూ.10 వేలు కర్ణ, మూడో బహుమతి రూ.5 వేలను సర్పంచి గురుదాస్ రెడ్డి అందజేశారు. యూత్ సభ్యులు పరశురాము, సుధాకర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

పి.ఫజులు రహిమాన్ ఖాన్, S/o లేట్ పి. ఖాదర్ నవాజ్ ఖాన్, వయస్సు 62 సంవత్సరాలు, H.NO.87/1232, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, మోర్ సూపర్ మార్కెట్ దగ్గర, కర్నూలు సిట & జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518002.

కర్నూలు జిల్లా, కర్నూలు మండలము బి.తాండ్రపాడు గ్రామ పొలంలోని సర్వే నెం.6 లో గల ప్లాటు నెం.46 నకు ప్రజెంట్ డాక్యుమెంటు నెం.14409/2004 దీనికి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ వైడ్ నెం. 3647/1988. ఈ రిజిష్టర్ లింక్ డాక్యుమెంట్ 16-12-2022 తేదిన సి.క్యాంప్ జిరాక్సు సెంటర్ దగ్గర పోగొట్టుకుపోయాయి. ఎవరికైన దొరికిన యెడల పై అడ్రస్ కు లేదా సెల్ నెంబర్ **918639247936** కు సమాచారం ఇవ్వగలరు.

చెరువులను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

సంక్రాంతి పాయె...ఇక ఉగాదికా?

- జగనన్న కాలనీల గృహ ప్రవేశాలు మళ్లీ వాయిదా
- నిర్మాణాలు పూర్తి కాకపోవడమే కారణం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సంక్రాంతికి సొంతింటిలో చేరాలని భావించిన పేదలకు మళ్లీ నిరాశ ఎదురైంది. ఇప్పటికే పలు దఫాలు వాయిదా పడిన జగనన్న కాలనీల గృహ ప్రవేశం మరోసారి వాయిదా పడింది. మొదట గత ఏడాది డిసెంబరు అన్నారు. ఆ తర్వాత సంక్రాంతికి ఉండొ చ్చన్నారు. ఇప్పుడు ఉగాది అంటున్నారని తెలిసింది...

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల స్థలాలను పంపిణీ చేసింది. గృహ నిర్మాణాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తోంది. జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. గతేడాది జూన్‌లో శంకుస్థాపన వారోత్సవాలు నిర్వహించారు. లబ్ధిదారులతో భూమిపూజ కూడా చేయించారు. ఆ కాలనీలలోని ఇళ్ల గృహ ప్రవేశాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత గతేడాది డిసెంబర్ చివర్లో గృహ ప్రవేశం ఉంటుందని అన్నారు. తరువాత సంక్రాంతికి మార్చాయి. ఇప్పుడు సంక్రాంతి కూడా పోవడంతో ఉగాదికి గృహ ప్రవేశాలు చేయించాలని భావిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాకపోవడమే అందుకు ప్రధాన కారణం. క్షేత్ర స్థాయిలో వాలంటీర్ల నుంచి సిబ్బంది, అధికారులు అందరూ లబ్ధిదారులపై ఒత్తిడి తెచ్చినా వారు ముందుకు కదలలేదు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 48,751 మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేశారు. వాటిలో ఇప్పటి వరకూ 40,897 గ్రౌండింగ్ అయ్యాయి. అయితే వాటిలో 13,315 ఇళ్లు మాత్రమే పునాది స్థాయి, పునాది కంటే పై స్థాయికి చేరాయి. మిగిలిన వన్నీ పునాది స్థాయిలోపే ఉన్నాయి. 7,854 ఇళ్లు అసలు ప్రారంభమే కాలేదు. ఇప్పటి వరకూ 1,824 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. గ్రౌండింగ్ అయిన ఇళ్లలో 4.45 శాతం ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80లక్షలనే రాష్ట్ర ప్రభుత్వం ఈ జగనన్న కాలనీ లబ్ధిదారులకు అందిస్తోంది. బయట మార్కెట్‌లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్మాణ సామాగ్రి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ఇళ్లను నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. డబ్బులున్న వారు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల ఒత్తిడితో మరికొందరు వడ్డీలకు అప్పులు తెచ్చి, బంగారు తాకట్టు పెట్టి ఇళ్లను నిర్మించుకుంటున్నారు.

చాగలమర్రిలో పునాదికే పరిమితమైన జగనన్న కాలనీ

మౌలిక సదుపాయాలూ కరువే..

ఇంటి పట్టాలు ఇచ్చిన ప్రాంతాలు నివాసయోగ్యంగా లేకపోవడంతో లబ్ధిదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. కర్నూలు నగరంలో ఇప్పటికే పేదలకు పట్టాలిచ్చిన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించలేదు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వేల మందికి 2007లో ఇందిరమ్మ ఇళ్లు ఫేజ్-2 కింద జగన్నాథగట్టు వద్ద పట్టాలిచ్చారు. అప్పట్లో సిపిఎం ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్ చొరవతో ఇందిరమ్మ ఇళ్లు ఫేజ్-3 కింద 2008లో పందిపాడు వద్ద 52 ఎకరాలను కొనుగోలు చేసి 2500 మంది లబ్ధిదారులకు ఇచ్చారు. ఆ రెండు ప్రాంతాల్లో ఇప్పటి వరకూ ప్రభుత్వం విద్యుత్, నీరు, రోడ్లు వంటి ఎటువంటి మౌలిక వసతులూ కల్పించలేదు. దీంతో 10 శాతం లబ్ధిదారులు కూడా ఆ ప్రాంతాల్లో గృహాలను నిర్మించుకోలేదు. దీనికి తోడు ఒరిజినల్ పట్టాలు హౌసింగ్ కార్పొరేషన్ దగ్గర ఉండిపోవడంతో వారికి ఆ స్థలాలపై పూర్తి హక్కులు కూడా లేకుండా పోయాయి. తరువాత వచ్చిన టిడిపి ప్రభుత్వం వాటిపైన దృష్టి సారించలేదు. ఇప్పుడున్న వైసిపి ప్రభుత్వం కూడా ఆ ప్రాంతాల వైపు చూడకపోవడంతో లబ్ధిదారులు రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోని రుద్రవరంలో పట్టాల్విడం పట్ల కూడా లబ్ధిదారుల నుంచి అసహనం వ్యక్తమవుతోంది.

వచ్చే ఖరీఫ్ నాటికి
అన్ని చెరువులు నింపుతాం
ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

వచ్చే ఖరీఫ్ నాటికి డోన్, పత్తికొండ రెండు నియోజకవర్గాలలో 68 చెరువులకు నీళ్లు నింపుతామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్యాపిలి మండలంలోని మెట్టుపల్లె ఏనుమర్రి పెద్దపూదేళ్ల చెరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు నియోజకవర్గాలు కలిపి 68 చెరువులకు హంద్రీ నీవా, సృజల స్రవంతి, హెచ్ఎంఎస్ ద్వారా వచ్చే ఖరీఫ్ నాటికి నింపుతామన్నారు. దీంతో దాదాపు పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. దీనివలన భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. రైతులకు ఎల్లప్పుడూ బోర్లలో నీరు నిల్వ ఉంటుందన్నారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి రూ.300 కోట్లతో వాటర్ గ్రిడ్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. తొందర్లో పూర్తి చేస్తే ప్రతి ఇంటింటికి కొలాయి మంచినీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరామరెడ్డి, ఎంపీపీ గోకుల లక్ష్మి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, జంగం చంద్రయ్య, తహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో ఫజల్ రహమాన్, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, ఎర్రి స్వామి పాల్గొన్నారు.

జూనియర్ హ్యాండ్‌బాల్ జట్టు

సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ జట్టు

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లాకు వెండి పథకాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ అంతర్-జిల్లా సబ్-జూనియర్, జూనియర్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నంద్యాల జిల్లా జట్లు వెండి పథకాలు సాధించాయి. 37వ సబ్-జూనియర్, 44వ జూనియర్ అంతర జిల్లాల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా రన్నర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రెండు రోజుల ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 13,14 తేదీల్లో క్రిష్ణ జిల్లా గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగాయి. జూనియర్ విభాగం బాలుర ఫైనల్ మ్యాచ్‌లో విశాఖపట్నం నంద్యాల జిల్లాపై విజయం సాధించగా, సబ్ జూనియర్ విభాగంలో విశాఖపట్నం నంద్యాలపై విజయం సాధించింది. రెండు ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠ మధ్య జరిగాయి. అనంతరం బహుమతులను ఏపి ఒలింపిక్ సంఘం (ఏపీఓఏ) కార్యదర్శి కేపీ రావు, ఆంధ్రప్రదేశ్ ఖో-ఖో సంఘం అధ్యక్షుడు టీఎస్ఆర్‌కే ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రగ్బీ సంఘం కార్యదర్శి బీ రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి సీ శ్రీనివాసులు, నంద్యాల జట్లకు రన్నర్స్ ట్రోఫీలను అందజేశారు. మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నంద్యాల జిల్లా సబ్ జూనియర్ ,జూనియర్ జట్ల క్రీడాకారులను నంద్యాల జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రతినిధులు మహబూబ్ బాషా, రామేశ్వర్ రెడ్డి, రాజకుమార్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

తెలుగు సాంప్రదాయలకు రంగవల్లులు ప్రతీక
సిపిఎం, ఐద్వా, రైతు సంఘం, వ్యకాసం ఆధ్వర్యంలో ముగుల పోటీలు

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆత్మకూర్

తెలుగింటి సంప్రదాయలకు రంగవల్లులు ప్రత్యేకంగా నిలుస్తాయని ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం, నాయకులు ఏ. రణధీర్, ఐద్వా నాయకురాలు మీనాక్షమ్మ లు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని అర్బన్ కాలనీ,ఏకలవ్య నగర్,గొల్లపేటలో ముగ్గుల పోటీలు పిల్లలకు కుండలు, వీల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సరైన పంటలు చేతికి రాక సంక్రాంతి పండుగ కళ తప్పిందని అన్నారు. అర్బన్ కాలనీలో జరిగిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి దేవిక, రెండవ బహుమతి లక్ష్మీ, మూడో బహుమతి రాజి,ఏకలవ్య నగర్ లో జరిగిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతి ఐశ్వర్య,రెండవ బహుమతి స్వర్ణలత,మూడవ బహుమతి శేషమ్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం నాయకురాల్లు పుల్లమ్మ భాయ్, అక్కమ్మ,సుశీల, అయ్యమ్మ, దాసమ్మ, సిఐటియు పట్టణ మండల కార్యదర్శులు డి రామ్ నాయక్, భాస్కర్, పట్టణ పౌర సమాఖ్య నాయకులు ఏ. సురేంద్ర, గిరిజన సంఘం నాయకులు నరసింహ నాయక్, వృత్తిదారుల సంఘం నాయకులు సి.వెంకటేశ్వర్లు, ఏపి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జి. నాగేశ్వరావు, కార్యదర్శి షైక్ ఇస్మాయిల్, చిన్న వ్యాపారస్తుల సంఘం కార్యదర్శి టి. శివకుమార్ తో పాటు ఆయా కాలనీల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలోని నల్లకాలవ గ్రామంలో ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా గెలుపొం దిన మహిళలకు ఏపీ కౌల రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ తాలూకా నాయకులు రాముడు బహుమతులను అందజేశారు.

నందికొట్కూరు: నందికొ ట్కూర్, మకర సంక్రాంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని వాల్మీకి నగర్ వడ్డేపేట తదితర కాలనీలో సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గులు ఆటల పోటీలను ఘనంగా నిర్వహించారు. పోటీలో మహిళలు, పిల్లలు ఉత్సాహభరితంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాకాస జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి పకీర్ సాహెబ్, సిఐటియు. సీనియర్ నాయకులు ఎస్ ఉస్మాన్ టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎం రామకృష్ణ, ఈ. భాస్కర్ గౌడ్, మధు, ఐద్వా నాయకురాలు ఎస్ బి బి, ఎస్ నూర్జహాన్, ఎస్ సూరి బి, లక్ష్మీదేవి, రాధమ్మ, జయమ్మ, సునీతమ్మ, భారతి పాల్గొన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి తులం నర ఎండి, రెండవ బహుమతి చీరలు, మూడో బహుమతి క్యారియర్ గిన్నె, నాలుగో బహుమతి ప్లేట్స్, తదితరులకు బహుమ తులు అందజేశారు. తరువాయి 6వ పేజీలో..

గిరిజనులతో మాట్లాడుతున్న శంకర్ నాయక్

గిరిజన తండాల అభివృద్ధే ప్రభుత్వ

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్రంలో ఉన్న ప్రతి గిరిజన తండాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని పిక్కిళ్లపల్లి తండా, కొండమనాయుని పల్లి తండాలలో సోమవారం ఆయన పర్యటించారు. తమ తండాకు విచ్చేసిన శంకర్ నాయక్‌కు తండావాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి గిరిజనుడు తన పిల్లలను ఉన్నతంగా చదివించాలని, మీరు మీ పిల్లలకు ఆస్తులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఉన్నతంగా చదివిస్తే అన్ని సమకూరుతాయని అన్నారు. తండాలలో డ్రైనేజీ వ్యవస్థ లేదని, స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కమిషన్ సభ్యుని దృష్టికి తండావాసులు తీసుకురావడంతో అక్కడే ఉన్న అధికారులకు సమస్యలు పరిష్కారాల దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్మశాన వాటిక సమస్యను త్వరలోనే పరిష్కరించాలని తహశీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, విద్యాధికారి శ్రీధర్ రావు, ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ వెంగల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమారి, వీఆర్వో ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ గిరిజన అధ్యక్షులు రాజు నాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షులు బాలు నాయక్, బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు రామచంద్రనాయక్, వెంకటేష్ నాయక్, రాముడు నాయక్, లక్ష్మణ్ నాయక్, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి ఆశయ సాధనకు పోరాడుదాం : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నంద్యాల

విప్లవ విద్యార్థి ఉద్యమ అరుణతార జార్జిరెడ్డి ఆశయ సాధనకు పోరాడాలని పిడిఎస్‌యు నాయకులు పేర్కొన్నారు. సోమవారం నాడు జార్జిరెడ్డి 76వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక సాయిబాబా నగర్‌లోని సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం.డి. రఫీ మాట్లాడుతూ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఒక విద్యార్థి మేధోవర్గాన్ని తయారు చేశాడని అన్నారు. విద్యార్థుల సమస్యలపై ఆధిపత్య ఉన్మాది మూకలతో నిత్యం పోరాటం చేస్తూ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విద్యార్థి ఉద్యమాలను నిర్మించడాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు పట్టణ అధ్యక్షుడు దస్తగిరి, కార్యదర్శి నవీన్ బాబు, ఉపాధ్యక్షులు అజిత్, వెంకటేష్ సహాయ కార్యదర్శిగా రాజేష్ ,రాజు, కోశాధికారి వంశీ, సభ్యులు షాకీర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

జర్జీ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నేతలు

ప్రత్యేక హోదా కోసం వికలాంగుడు సైకిల్ యాత్ర
- ఆత్మకూరులో మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ పట్టణానికి రైల్వే జోన్ మంజూరు చేయాలని సంకల్పిస్తూ.. శ్రీకాకుళం జిల్లా కనిచిలి మండలం బురుగాం గ్రామానికి చెందిన వికలాంగుడు నెయ్యాల ప్రసాద్ ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు ఉమ్మడి 13 జిల్లాల్లో మూడు చక్రాల సైకిల్‌పై యాత్ర ను చేపట్టి, అనంతరం ఢిల్లీ వెళ్లాలని తలపించింది. చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం సాయంత్రం ఆత్మకూరు చేరుకున్న ఆయనకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సంఘీభావం ప్రకటించారు. యాత్రకు మద్దాత్తుగా లేఖను సైకిల్ యాత్రికుడికి అందించారు. ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్ రాష్ట్రానికి రాకపోవడానికి వైసిపి, బిజెపి పార్టీలు నట్టేట ముంచాయని బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. వికలాంగుడి అంకుటిత సాహస సైకిల్ యాత్రను చూసైనా కేంద్రం ప్రత్యేక హోదా, రైల్వే జోన్ మంజూరుకు పూనుకోవాలని పేర్కొన్నారు. ఆయన వెంట శ్రీశైలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివ రామిరెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలిముల్లా, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, వెంకటాపురం రాజా రెడ్డి, కలిలుల్లా, రసూల్ తదితరులు ఉన్నారు.

సంఘీభావం ప్రకటిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

రోళ్లపాడు రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, వైసీపీ నాయకులు

రోళ్లపాడు రోడ్డు మరమ్మతు పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

మండల పరిధిలోని పారుమంచాల గ్రామం నుంచి రోళ్లపాడు వరకు వెళ్లే మట్టి రోడ్డు గుంతలమయం కావడంతో మరమ్మతు పనులకు భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం, బన్నూరు సొసైటీ చైర్మన్ ఈదుల నారాయణరెడ్డి, మూలింటి చెంచిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాధవరం దేవసహాయంలు రోడ్డు పనులకు పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రకాశం మాట్లాడుతూ.. రోళ్లపాడు వెళ్లే రోడ్డు గుంతలుపడ అధ్వాన్నంగా మారిందన్నారు. ఈ దారిలో వెళ్లాలంటే వర్షకాలంలో బురద, ఎండకాలంలో మట్టి, దుమ్ము లేస్తుందన్నారు. ఈ దారిలో ఎద్దుల బండ్లు, బరక సంజీవరాయ దేవాలయానికి వెళ్లే భక్తులు ఇతర వాహనాల్లో వెళ్తు ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నో ఏళ్లుగా అపరిష్కతంగా ఉన్న ఈ రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆర్థర్ సహకారంతో కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కృష్ణ, బాల ఈశ్వరయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అసంబద్ధ పదోన్నతి ఉత్తర్వులతో
ఉపాధ్యాయులలో గందరగోళం : ఎస్‌టియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అసంబద్ధ పదోన్నతి ఉత్తర్వులతో ఉపాధ్యాయులలో గందరగోళం నెలకొందని ఎస్‌టియు రాష్ట్ర సహ అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలిలు అన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలని వారు హితువు పలికారు. సోమవారం ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా వారు మాట్లాడుతూ అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 5809 పాఠశాల సహాయకుల పోస్టులను అర్హత గలిగిన ఎస్‌జిటి ఉపాధ్యాయులతో నెలకు రూ.2500 అదనపు అలవెన్సు ఇచ్చి పనిసర్దుబాటు చేయాలని రాత్రికి రాత్రి పూర్తి చేయాలంటూ ఉత్తర్వులు విడుదల చేయడం దుర్మార్గమన్నారు. సరియైన విధి విధానాలు తెలియక ఎవరు సీనియరో, ఎవరు జూనియరో, ఎక్కడ ఖాళీలు ఉన్నాయో, ఉపాధ్యాయుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా మండలాలు దాటిస్తే ఎలాని ఇవి నిజమైన ప్రమోషన్ల , ఈ సర్వీసును లెక్కిస్తారా అంటూ ప్రశ్నించారు. పనిసర్దుబాటు అంటూ జీతం అక్కడే తీసుకోవాలని అంటున్నారని ఇలాంటి సందేహాలు ఉపాధ్యాయులలో ఆందోళన కలిగి సంక్రాంతి పండుగను సహితం కుటుంబసభ్యులతో సంతోషంగా చేసుకోలేక పోయారన్నారు. గతంలో కూడా అక్టోబర్ నెలలో పదోన్నతులు అంటూ ఆప్షన్లు తీసుకొని దసరా పండుగ లేకుండా హడావిడి చేశారు. కానీ 4 నెలలు గడిచినా అతీ-గతీ లేదు అన్నారు. ఇప్పటికైనా బదిలీలు ప్రమోషన్ల విషయంలో జిల్లా కేంద్రంగా ప్రమోషన్ కౌన్సెలింగ్ నిర్వహించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై.వెంకట రామిరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రసాదు రెడ్డి, శివశంకర్, ప్రసాద్, టెక్నీక ల్ కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, నాగేశ్వర్ రెడ్డి, అమీర్, దేవేందర్ రెడ్డి, సుబ్బారాయుడు సుబ్బయ్య, శ్రీనివాస రావు, నరసింహారావు సంజీవ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, మల్లేశ్వరుడు, నాగేశ్వర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అజాం బేగ్

వైభవంగా సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలో సంక్రాంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. సోమవారం మకర సంక్రాంతి వేడుకలను ప్రజలు వైభవంగా నిర్వహించుకున్నారు. పారువేట ఉత్సవాలను ఆయా గ్రామాల్లో నిర్వహించారు. మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర ఉత్సవ విగ్రహాలను మీరాపురం, యాగంటి పల్లె ,సాదుకోట్టం, మాదాసు పల్లె, పాతపాడు గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. మహాశివరాత్రి కళ్యాణోత్సవంకు ఆహ్వానిస్తూ పార్వేట ఆయా గ్రామాల్లో ఉత్సవాల నిర్వహించారు. ఉమామహేశ్వర ఉత్సవ విగ్రహాలకు మీరాపురం, పాతపాడు, యాగంటి పల్లె, సాదు కొట్టం, మాదాసు పల్లె గ్రామాలలో తమ ఇంటి ఆడబిడ్డకు అడగునా గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. అనంతరము ఉత్సవమూర్తుల పల్లకిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. పాతపాడులో స్వామివారి పార్వేట అనంతరం గ్రామాపొలిమేరలో మీరాపురం గ్రామస్తులు ఆహ్వానం పలికి పల్లకిని తమ గ్రామానికి తోడ్కొని వెళతారు. మీరాపురం గ్రామోత్సవం అనంతరం యాగంటిపల్లె, సాదుకొట్టం, మాదాసుపల్లె,తిరిగి పాతపాడు వచ్చిన స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి మళ్ళీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో రెండురోజుల పార్వేట కార్యక్రమం ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, మాజీ చైర్మన్ దోనపాటి యాగంటిరెడ్డి, బత్తుల బాలిరెడ్డి, యాగంటి పల్లె సర్పంచ్ బండి వరలక్ష్మి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి వైసీపీ నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, గడ్డం వెంకటేశ్వర రెడ్డి, బెడదల చంద్రశేఖర్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి, బెడదల రామచంద్రారెడ్డి, కుమ్మరి మహేష్ తదితరులు పాల్గొన్నారు. **అవుకు :** పట్టణంలో ఉన్న అతి పురాతనమైన ఆలయమైన శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయానికి వాహన సేవలను సీఐ బత్తిన మధుసూదన గౌడ్ అందించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అశ్వ వాహనాన్ని ఉచితంగా ఆలయానికి అందించారు. అవుకు పట్టణానికి చెందిన మధుసూదన గౌడ్ కడప జిల్లా పొద్దుటూరు రూరల్ సిఐగా పనిచేస్తున్నారు. పట్టణంలోని అతి పురాతనమైన ఆలయమైన భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో వాహన సేవ లైన గరుడ వాహనం, గజవాహనం, సింహ వాహనం, శేష వాహనం, గరుడ వాహనం, హనుమంతు వాహన సేవలతోపాటు స్వామి వారికి మకరను తోరణం పట్టణంలో రాతి దూలాలను ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆలయానికి గతంలో చెక్కతో చేసినటువంటి వాహన సేవలు పూర్తిగా శిథిలం కావడంతో వాటి స్థానంలో నూతనంగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి భజన బృంద సభ్యులు పాల్గొన్నారు. **ఉయ్యాలవాడ :** మండలంలోని అన్ని గ్రామాలలో మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ముగ్గుల పోటీలు, సైకిల్ పందాలు, ఆటల పోటీలు నిర్వహించారు.



ఉమామహేశ్వర ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

సంజామలలో..

రసవత్తరంగా పారువేట పోటీలు

సంజామల : మండలంలో సంక్రాంతి పండగ సందర్భంగా పారువేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వెంకటేశ్వర స్వామి చెన్నకేశవ స్వామి విగ్రహాలను గ్రామాలలో ఊరేగించి పూజలు నిర్వహించారు. సంజామలలో పారువేట ఉత్సవం లో 9 మంది యువకులు పాల్గొనగా హుస్సేన్ వలి అనే యువకుడు గొర్రెను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. తరువాయి 6వ పేజీలో..

మంత్రి జోగి రమేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కొండయ్య గౌడ్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు రాష్ట్ర కళ్ళుగీత కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు విజయ్ శేఖర్ గౌడ్ అలియాస్ కొండయ్య గౌడ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు విజయవాడలో (పెడన) వారి కార్యాలయంలో మంత్రిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి జోగి రమేష్‌తో రాష్ట్ర కల్లు, గీత కార్మికుల సంఘం ఉపాధ్యాక్షులు కొండయ్య గౌడ్

చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి భక్తులు రూ.25116 లు విరాళం ఇచ్చినట్లు ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు. నందవరం గ్రామానికి చెందిన పాణ్యం భాస్కర్ రెడ్డి కుమార్తె పాణ్యం సుచరిత మాజీ చైర్మన్ పి.ఆర్ .వెంకటేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులకు నగదును అందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : సిఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణ పరధిలోని ప్రమాదాలు జరిగే హాట్‌స్పాట్ ప్రాంతాల ను సోమవారం సిఐ, ఎస్ఐ కృష్ణమూర్తి సంద ర్శించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీలించి ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడేందుకు సంబంధిత శాఖలతో సంప్రదించి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ప్రధానంగా పట్టణ పరధిలోని ఆర్టీవో ఆఫీస్, ఫారెస్ట్ చెక్ పోస్ట్, ఊర్దు స్కూల్, గీతాభవన్, శ్రీపతిరావు పేట క్రాస్ రోడ్ లను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి బ్యారికేడింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, అతివేగాల నివారణకు ఆకస్మిత తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలపై అవగాహన సదస్సులు కొనసాగిస్తు, అవసరమైన చోట్ల ప్రమాదాల హెచ్చరికల ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న సిఐ సుబ్రహ్మణ్యం

దుండగులు ధ్వంసం చేసిన నంది విగ్రహం

బుగ్గ మల్లేశ్వర ఆలయంలో గుప్త నిధుల వేట

- ధ్వంసం అయిన నంది విగ్రహం

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని అతి పురాతన ప్రముఖ దేవాలయం అయిన బుగ్గ మల్లేశ్వర ఆలయంలో దుండగులు గుప్త నిధులకై యత్నించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామ శివారులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బుగ్గ మల్లేశ్వర ఆలయంలోని ప్రధాన శివలింగం ఎదురుగా ఉన్న నంది విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు గుప్త నిధులకై ధ్వంసం చేసారు. విషయం తెలుసుకున్న పోలీసులు సోమవారం నాడు సంఘటనా స్థలానికి చేరుకొని ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

నబీ ఖాన్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న బీసీ ఇందిరా

ముస్లిం మైనార్టీ నాయకుని తండ్రి మృతి

- నివాళులర్పించిన బీసీ ఇందిరా

ప్రజాశక్తి - బనగానపల్లె

నియోజకవర్గంలోనే అవుకు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ ఖాన్ తండ్రి నబి ఖాన్ (85) సోమవారం అకాల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా నబీ ఖాన్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అంత్యక్రియలకు 'ఆ నలుగురు'

ప్రజాశక్తి - బేతంచర్ల

పాడే మోస్తున్న దృశ్యం

పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో దాదాపు 80 సంవత్సరాలు వయసు ఉన్న వృద్ధ మహిళ 15వ తేదీ మరణించింది. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ వారు మృతురాలి అంత్య క్రియలు నిర్వహించాలని ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వన్నూరు బాషకి తెలిపారు. ఆయన తమ సంస్థ సభ్యుల బృందంతో కలిసి బేతంచెర్ల సర్వజన స్మశాన వాటికలో మృతురాలికి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఎక్కడ అనాథ శవం కనిపించిన ఆ నలుగురు సంస్థ సభ్యులు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని పలువురు ఆ సంస్థను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రాఘవేంద్ర, మా బాష, అక్బర్ బాషా, పుల్లంరాజు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండుగగా కాశివిశ్వేశ్వర నందేశ్వర స్వామి రథోత్సం

- సిద్ధార్థరెడ్డి వర్గం, ఎమ్మెల్యే ఆర్థర్ వర్గాల మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి పగిడ్యాల

మండలంలోని,తూర్పు ప్రాతకోట గ్రామలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని అధివారం పడమర ప్రాతకోట గ్రామంలోని కాశివిశ్వేశ్వర స్వామి వార్ల, తూర్పు ప్రాతకొట గ్రామలో నాగేశ్వర స్వామి వార్ల రథోత్సం కనుల పండుగా జరిరింది. రథోత్సవాని తీలకించేందుకు చుట్టు పక్కల గ్రామ ప్రజలు తరలి వచ్చారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కాశివిశ్వేశ్వర స్వామి రథోత్సంలో పాల్గొని రథాని లాగారు. అంతకు ముందు అన్నపూర్ణ కాశివిశ్వేశ్వర నందేశ్వర వార్ల ఆలయంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పాల్గొని పూజలు చేశారు. పడమర ప్రాతకోట గ్రామంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ కాశివిశ్వేశ్వర నందేశ్వర స్వామివార్ల తిరునాలలో ఎమ్మెల్యే ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి వర్గీల స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. సంక్రాంతి పడుగ సందర్బంగా ఆదివారం పడమర ప్రాతకోట గ్రామంలోని కాశివిశ్వేశ్వరే స్వామి రథోత్సం పురవీధుల గుండా ఆగుతూ వెల్తుంది. ఎమ్మెల్యే ఆర్థర్ వర్గనికి చెందిన ఎర్రం వెంకటరెడ్డి నివాసం వద్ద రథాన్ని నలబెట్టకుంబా సిద్దార్థరెడ్డి వర్గీలు లాకేలారు. దీంతో ఎర్రం వెంకటరెడ్డి కుంబా సభ్యులు ఆగ్రం వ్యక్తం చేశారు. అందరి ఇళ్ల ముందు నిలబెట్టి తమ ఇంటి ముందు రథాన్ని నిలబెట్టకుండా పోతున్నారని ఆడ్డుకున్నారు. దీంతో ఉద్రికత వాతావరనం చోటు చేసుకుంది. పోలీసులు కూడా వారికే మద్దతు పలుతున్నారని వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిద్దార్థ రెడ్డి వర్గానికి చెందిన కొందరు యువకులు లాగు తున్న రథాన్ని వదిలేసి రావాలని ప్రధాన నాయకుడు చెప్ప డంలో యువకులు రథాన్ని నడిరోడ్డుపై వదిలేసి వెళ్లారు.

రథోత్సంలో పాల్గొన్న బైరెడ్డి సిద్దార్థరెడ్డి

రేలరేరేల కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు : సంక్రాంతి పండుగను పూరష్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం నిర్వహించాలనుకున్న ఆర్కెష్ట రేలరేరేల కార్యక్రమాన్ని అనమతులు లేవనిపోలీసులు అడ్డుకున్నారు. డిజెకు సంబంధించిన వస్తువులను వాహనంలో వెనక్కు పంపించేస్తుండా గ్రామస్తులు వాహనం వెల్లనియకుండా దేవాలయ గేటుకు తాళ్ళం వేసి సిఐ సుధకర్‌రెడ్డి డౌన్ డౌన్ అని నినాదలు చేశారు. ఎస్పీ నంచి అనుమతులు ఉన్న సిఐ సుధకార్‌రెడ్డి అనుమతులు ఇవ్వడంలేదని వారు ఆరోపించారు. ఎంతకి సిఐ రాకోవడంతో చివరకు చేసేది ఏమిలేక దేవాలయ గేట్లను గ్రామస్తులు తెరిచారు.

పూజలో పాల్గొన్న గౌరు

కైలాస వాహనంపై స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కైలాస వాహనంపై క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఐదవ రోజు ఆలయ ప్రాంగణంలోని అక్క మహాదేవి అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను కైలాస వాహనంపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్సవాన్ని నిర్వహించారు. **అన్న ప్రసాదానికి విరాళములు :** భక్తులకు దేవస్థానం అందిస్తున్న నిత్య అన్నదాన పథకానికి పలువురు అన్న ప్రసాదం పథకానికి విరాళం అందజేశారు. హైదరాబాదుకు చెందిన వేమన చెంచు మురళి రూ,100,116, నెల్లూరుకు చెందిన ఎడ్లూరు శివ వాసుదేవ సింగ్ రూ,100,116లను విరాళంగా అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసినట్లుగా అధికారులు తెలిపారు.

దర్శనానంతరం పీఠాధిపతులు

స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న పీఠాధిపతులు

భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను సోమవారం పలువురు పీఠాధిపతులు దర్శించుకున్నారు. ఉజ్జయిని పీఠం పీఠాధిపతి సిద్ధ లింగ దేశికేంద్ర శివాచార్య మహాస్వామి, కాశీపీఠం (ఉత్తరాది కార పీఠాధిపతి), మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య మహాస్వామి, శ్రీశైల పీఠం పీఠాధిపతి చెన్న సిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, తదితరులు ఉన్నారు. వీరు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకుగా ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు సాంప్రదాయపద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

వైభవంగా సంక్రాంతి వేడుకలు

5వ పేజీ తరువాయి..

చాగలమర్రి : మండలంలో పలు గ్రామాల్లో పారువేట ఉత్సవాలు నిర్వహించారు. మల్లెవేములలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ, సంజీవరాయ స్వామీ పారువేట, గొడెగనూరు,పెద్దవంగలి గ్రామాల్లో సితారా ముల పారువేట,చిన్నబోధనంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పారువేట ఉత్సవాలు వైభవంగా జరిగాయి. గొడెగనూర్‌లో శ్రీ కోదండరామిరెడ్డి స్వామీ ఉత్సవ విగ్రహాలకు ఆళ్లగడ్డ డిఎస్‌పి సుధాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొడెగనూరు గ్రామంలో పారువేట ఉత్సవాల్లో గ్రామానికి చెందిన నాగూర్‌బాష విజేతగా నిలిచాడు. నాగుర్ బాషను గ్రామస్థులు బహుమతి అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంపిటిసి పత్తినారాయణ, ప్రసాద్‌రెడ్డి,సర్పంచ్ సంజీవరాయుడు, రామసుబ్బయ్య, లక్ష్మన్న, రామకృష్ణ, సూర్యనారాయణ, శేఖర్ రెడ్డి,సంజీవరాయుడు,మల్లికార్జున, చిన్న నరసిం హులు, కార్యదర్శులు దస్తగిరి, వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు,గుర్రయ్య,విఆర్‌ఓ ఇమాంబాష, తదితరులు పాల్గొన్నారు. డిఎస్‌పి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ సత్యనారాయణ బందోబస్తు ఏర్పాటు చేసారు.

2. పరుగు పందెం పోటీల్లో పాల్గొన్న యువకులు.

రుద్రవరం : మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రుద్రవరంలో పారవేట ఉత్సవాలలో భాగంగా భాస్కర నందీశ్వర, సత్యనారాయణ స్వామి ఉత్సవమూర్తులను గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గంగిశెట్టి మద్దిలేటయ్య, రమేష్, ఏరువ కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉల్లాసంగా పరుగు పందెం పోటీలు : మండల కేంద్రం రుద్రవరంలో పారవేట ఉత్సవంలో భాగంగా నిర్వహించిన పరుగు పందెం పోటీలు ఉల్లాసంగా జరిగాయి. ఈ పోటీలలో సత్యనారాయణ స్వామి ఆలయం తరఫున నిర్వహించిన1000 మీటర్ల పరుగు పందెం పోటీలలో పది మంది యువకులు పాల్గొనగా నూరమ్మ గారి నబి, మొదటి విజేతగా నిలిచారు. అలాగే భాస్కర నందీశ్వర స్వామి ఆలయం తరఫున నిర్వహించిన 1000 మీటర్ల పరుగు పందెం పోటీల్లో కొమ్ము బాలు అనే యువకుడు విజేతగా నిలిచారు. వీరికి నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గంగిశెట్టి సోదరులు మద్దిలేటయ్య, రమేష్, ఏరువా కష్ణమూర్తి, ఎంపీపీ బాలస్వామి, పలువురు నాయకులు గ్రామ పెద్దలు యువకులు ప్రజలు పాల్గొన్నారు. **సంతజుటూర్‌లో.. బండి ఆత్మకూర్:** మండలంలోని సంత జుటూరు గ్రామంలో పారువేట ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పారువేట ఉత్సవాల్లో ఆలయ చైర్మన్ భూమా జయరాం రెడ్డి, గ్రామ పెద్దలు రంగనాథ శర్మ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌బిసిలో చిరుత పులి మృతదేహం

ప్రజాశక్తి - బనగానపల్లె

పోస్టాస్టర్ నిర్వహించిన ఫారెస్ట్, పశు వైద్య శాఖ అధికారులు

మండలంలోని రామతీర్థం గ్రామ సమీపంలో చిరుతపులి మృతదేహం ఎస్ఆర్బిసి కాలువలో కొట్టుకొచ్చింది. సోమవారం ఎస్సార్ బీసీ కాలువలో చిరుత పులి మృతదేహాన్ని రైతులు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్, పాణ్యం రేంజ్ అధికారి మాధవి, డిఆర్‌ఓ చంద్రహాసన్‌లు చిరుత పులి మృతదేహాన్ని పరిశీలించారు. నందవరం పశు వైద్యాధికారి డాక్టర్ రాం కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ ఫారెస్ట్ రేంజ్ పశు వైద్యాధికారి డాక్టర్ జుబేర్ వలీల ఆధ్వర్యంలో చిరుత పులి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ చిరుత పులి 10 రోజుల క్రితం మృతి చెంది, ఎస్ఆర్బిసి కాలువలో మృతదేహం కొట్టుకు వచ్చినట్లు తెలిపారు. చిరుత పులి వయస్సు నాలుగు సంవత్సరాలు ఉంటుందన్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతుపై ఎలుగుబంటి దాడి

ప్రజాశక్తి - పాములపాడు

ఎలుగు బంటి దాడిలో

రైతుపై ఎగుబంటి దాడి చేసిన ఘటన మండలంలోని ఎర్ర గూడూరు గ్రామంలో చోటుచ సుకుంది. జంగాల సాంబశివుడు అనే రైతు సోమవారం తన మొక్కజొన్న పంటకు ఉదయం 8 గంటల ప్రాంతంలో నీళ్ల పెట్టేందుకు వెళ్ళగా పొలంలో ఉన్న ఎలుగుబంటి అతనిపై ఒక్కసారిగా దాడి చేసింది. తనతో వెళ్లిన భార్య గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు రావడంతో ఎలుగుబంటి అక్కడ నుంచి పరార్ అయింది. తీవ్ర గాయాలైన సాంబశివుడును ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. 8 నెలల నుండి ఎలుగు బంట్లు తిరుగుతూ గ్రామంలోకి సైతం వస్తున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికిని ఫారెస్ట్ అధికారులు పెడచెవన పెట్టారని రైతులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు .

బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందించిన టిఎన్‌ఆర్

ప్రజాశక్తి - పాములపాడు

క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

సంక్రాంతి సందర్భంగా నందికొట్కూరులో నిర్వహించిన వాల్ బ్యాడ్మింటన్ పోటీలలో లింగాల గ్రామానికి చెందిన జట్టు మూడో స్థానంలో నిలిచిన క్రీడాకారులను టిఎన్‌ఆర్ సమస్త అధినేత నాగరాజు, మాజీ జాతీయ క్రీడాకారుడు సి హనుమంతు సోమవారం అభినందించారు. వారు మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిభను కనబరిచి గ్రామానికి మండలానికి ప్రతిష్టను నిలిపారని వారన్నారు. క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శాంత రాజు, వినోద్, భరత్ ,శరత్ ,నరసింహ ,కిషోర్ ,బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆర్ ఐ నాగేంద్రుడు, విఆర్ఓ మల్లేశ్వరప్ప, వీఆర్ఏల సంఘం నాయకులు

విఆర్ఏ మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని బీరవోలు గ్రామానికి చెందిన వీఆర్ఏ వెంకటపతి (63) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. వెంకటపతి గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడని, అంత్యక్రియల నిమిత్తము రెవెన్యూ శాఖ తరపున రూ 15000, వీఆర్ఏల సంఘం తరపున రూ 5000 చొప్పున మృతుని భార్య దానమ్మకు అందజేయడం జరిగిందనితహశీల్దార్ వెంకట శివ పేర్కొన్నారు. ఆర్ఐ నాగేంద్రుడు, జూనియర్ అసిస్టెంట్ రామ రంజిత్ కుమార్, వీఆర్వో మల్లేశ్వరప్ప, వీఆర్ఏ సంఘం నాయకులు శ్రీనివాసులు, బాష వెంకటపతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

వరి గడ్డికి భలే గిరాకీ

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈ సంవత్సరం రైతులు వరి పంటను తక్కువగా సాగు చేయడంతో వరిగడ్డికి భలే గిరాకీ ఏర్పడింది. ట్రాక్టర్ వరిగడ్డి 13 వేల నుండి 15 వేల ధర పలుకుతుంది. బనగానపల్లె మండలంలో ఈ సంవత్సరం పరమటి పల్లెల్లో వరి సాగును తక్కువగా సాగు చేశారు. రైతులు ఎక్కువగా మొక్కజొన్న, పత్తి, కంది పంటలను సాగు చేయడంతో పశుగ్రాస కొరత ఏర్పడింది. దీంతో ఎస్ఆర్బిసి కాలువ కింద , కుందు క్రింద, కేసీ కెనాల్, తెలుగు గంగ కాలువల కింద వరి సాగుచేసిన రైతుల నుండి వరిగడ్డిని పశుగ్రాసం కోసం పాడి రైతులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో వరిగడ్డికి గిరాకీ ఏర్పడింది.. ప్రతిరోజు 20 నుండి 30 ట్రాక్టర్లలో పశుగ్రాసం కోసం వరిగడ్డిని పాడి రైతులు కొనుగోలు చేసి బనగానపల్లె నుండి తరలిస్తున్నారు. ఎకరా వరిగడ్డి రూ 5 వేలకు కొనుగోలు చేసి ట్రాక్టర్ ద్వారా సొంత గ్రామాలకు తరలించడానికి కూలీలతో డాక్టర్ బాడుగతో రూ 13 వేల నుండి 15 వేలు ఖర్చు అవుతుందని పాడి రైతులు తెలిపారు. ప్రాణానికి సమానంగా పెంచుకున్న పశువులను అమ్ముకోలేక వరిగడ్డి ఎక్కువ రేటు పెట్టి కొనుగోలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. వేసవికాలంలో పశువులకు గ్రాసం కొరత ఏర్పడుతుందని దీంతో అధిక రేటు పెట్టి వరిగడ్డిని కొనుగోలు చేస్తున్నట్లు పశువుల యజమానులు తెలిపారు. గతంలో వరిని కూలీలతో కోసి కట్టలు కట్టి పంటలు నూర్పు చేయడంతో గడ్డి అధికంగా పడేది వరిగడ్డి పశువుల దానాగా ఉపయోగపడేది. అయితే ఇటీవల యంత్రాలు రావడంతో యంత్రాలతో వరిని కోయడంతో గడ్డి తక్కువగా వస్తుంది. దీంతో రైతులు వరిగడ్డిని అధిక రేటు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. దీనికి తోడు రెండు సంవత్సరాల నుండి వరి పంటను సాగు చేస్తే దిగుబడి రాకపోవడం పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు వరి పంటను సాగు చేయడం లేదు. వరి సాగు గిట్టుబాటు కాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, కంది, పత్తి పంటలను అధికంగా సాగు చేస్తున్నారా ముఖ్యంగా మొక్కజొన్న పంటను రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నడంతో పశుగ్రాస కొరత ఏర్పడుతుంది. కొందరు ట్రాక్టర్ యజమానులు ఎస్సార్ విసి కాల్వ కింద, కేసి కెనాల్ కింద వరిగడ్డిని కొనుగోలు చేసి గ్రామాల్లోనికి తెచ్చి ట్రాక్టర్ రూ 15 వేలకు అమ్ముతున్నారు దీంతో పశువుల యజమానులు పశుగ్రాసం కోసం అధిక రేటు పెట్టి వరిగడ్డిని కొనుగోలు చేస్తున్నారు. అధిక విస్తీర్ణంలో వరిని సాగు చేసే సమయంలో రైతులు వరిగడ్డిని ఉచితంగా ఇచ్చేవారు. వరి సాగు తక్కువగా ఉండడంతో వరిగడ్డికి గిరాకీ ఏర్పడడంతో రైతులు ఎకరా వరిగడ్డిని రూ 5 వేలకు అమ్ముతున్నారు వరిగడ్డికి మంచి డిమాండ్ ఏర్పడిందని రైతులు తెలుపుతున్నారు ట్రాక్టరు బాడుగ కూలీ ఖర్చులతో ట్రాక్టర్ వరిగడ్డి 13 వేల నుండి 15 వేలకు ధర పలుకుతుందని రైతులు తెలిపారు.

ట్రాక్టర్లో వరిగడ్డిని తరలిస్తున్న పాడి రైతులు

గోడ పత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

28న చలో సిద్దేశ్వరం బ్యారేజ్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలో ఈనెల '28 చలో సిద్దేశ్వరం బ్యారేజ్'ని జయప్రదం చేయాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం నందికొట్కూరులోని పటేల్ విగ్రహం వద్ద బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొండపోగు చిన్న సుంకన్న, గూడూరు రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసిన రవికుమార్ రెడ్డి, కొండ పోగు చిన్న సుంకన్న, చట్ట మురళి, లాయర్ మధు, కార్యక్రమాన్ని ఉద్దేశించి గూడూరు రవికుమార్ మాట్లాడారు. బ్రిడ్జి కం బ్యారేజ్ ఏర్పాటు చేస్తే సీమ రైతులకు ప్రజలకు తాగునీరు, సాగునీరు ఏడాది పొడుగునా నీటి కొరత లేకుండా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ బిజెపి నాయకులు గూడూరు శివారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సురేష్, సాయి, మహేష్, శ్రీకాంత్ రావు, మోహన్ కుమార్, నాగన్న, రాంబాబు నాయుడు, ప్రసాదు, ఎలిజ, భాస్కర్, శ్రీకాంత్, బైరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో చెట్ల తొలగింపు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల :

మండలంలోని పెట్నికోట గ్రామంలోని జగనన్న కాలనీలో జెసిబితో చెట్లను క్లీనింగ్ చేపట్టారు. వీఆర్వో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు జగనన్న కాలనీలో సోమవరాం జెసిబితో క్లీనింగ్ చేపట్టామన్నారు. విలేజ్ సర్వే అరుణ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాంప్రదాయలకు రంగవల్లులు ప్రతీక

5వ పేజీ తరువాయి..

బేతంచెర్ల : సంస్కృతి, సాంప్రదాయలను మరువకూడదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లంక సుబ్బరాయుడు, వ్యకాసం జిల్లా కోశాధికారి ఆర్ ఈశ్వరయ్య అన్నారు. సంక్రాంతి పండుగ కనుమ సందర్భంగా బేతంచర్ల పట్టణం, బలపాలపల్లి, కొలుములపల్లి, గోర్లగుట్ట గ్రామాలలో రైతు సంఘం, వ్యకాసం నాయకులు టి పద్మావతి, జయమ్మల ఆధ్వర్యంలో మహిళలకు, చిన్న పిల్లలకి వివిధ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్ ఈశ్వరయ్య, భజన కృష్ణయ్యలు హాజరై మాట్లాడారు. అనంతరం గొర్లగుట్ట రైతు అయినా భజన కృష్ణయ్యను రైతు సంఘం కార్యకర్తలు సన్మానించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యకాసం కార్యకర్తలు సుమ లత, గాజుల ఈశ్వరయ్య, బొల్లవరం శివరామిరెడ్డి, ఆకుల శివమ్మ, సుబ్బ లచ్చమ్మ, లక్ష్మాంతమ్మ, నాగమ్మ, పద్మావతి, పూజారమ్మ, పుల్లగుమ్మి, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం అని సిపిఎం బేతంచర్ల పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో కోటపేట కాలనీ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు సిపిఎం సీనియర్ నాయకులు వై ఎల్లయ్యా హాజరై గెలుపొందిన వారికి వెంకటేశ్వర్లుతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు.

శ్రీశైలం : మండలంలోని సున్నిపెంట గ్రామం మేదర కాలనీ నందు సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేదర్ కాలనీలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి.చిన్న మారెన్న, సిఐటియు మండల అధ్యక్షుడు దర్శనం.నాగరాజు, యం.మల్లికార్జునల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిం చారు. విజేతలకు బహుమతులను సిపిఎం శాఖ కార్యదర్శి యం.మల్లికార్జున, సిఐటియు మండల అధ్యక్షుడు దర్శనం నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా మునిపాటి చిన్న మారెన్న మాట్లాడారు. కార్యక్రమంలో స్థానికులు వి.నాగరాజు,రజాక్, బాలయ్య, వెంకటేశ్వర్లు, మస్తానయ్య,కాశింబి, తిరుపతమ్మ, బాదరమ్మ, జయ చంద్రిక, అచ్చమ్మ సిఐటియు నాయకులు మౌలాలీ,మనోహర్, యం.చిన్నప్రతాప్,బి చిన్న మణి, ఆంజనేయులు, రంగస్వామి పాల్గొన్నారు.

పాములపాడు : మండలంలోని లింగాల గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతిని టి కిశోర్, రెండో బహుమతిని సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి, మూడో బహుమతిని అశ్విని ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. మహిళా సంఘం జిల్లా నాయకురాలు రవణమ్మ, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి సామన్న, ఐద్వా నాయకురాలు రామకృష్ణమ్మ, రవణమ్మ, రంగమ్మ, సోమేశ్వరమ్మ, సుబరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు : మండలంలోని చింతపల్లి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి టి ఓబులేసు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, ఎస్సై మారుతి శంకర్ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మిడుతూరు మండలంలో సాగునీరు లేక వర్షాధారంపై ఆధారపడి పంటలు పండిస్తున్నారని, అతివృష్టి, అనావృష్టి కారణంగా అన్నదాతలు అప్పుల పాలై, ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. మండలానికి మల్లెల హంద్రీనీవా ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు లింగస్వామి, స్వాములు, వెంకటరమణ, దాసు ,పుల్లయ్య ,లచ్చుమ్మ ,పాల గురుడు, సీతారాముడు, సురవలి దాసు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రంగనాయుడు

దొరపల్లి బ్రిడ్జి దగ్గర మృతి చెందిన వారికి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : దొరపల్లి బ్రిడ్జి దగ్గర మృతి చెందిన వారికి కుటుంబాలకు రూ.50 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియ చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డోన్ మండలం దొరపల్లె బ్రిడ్జి దగ్గర నేషనల్ హైవే 44 నందు శనివారం అర్ధరాత్రి దొర పల్లె గ్రామానికి చెందిన ఎల్లా కృష్ణ, రామకృష్ణ, చాకలి నాందిష్‌లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. నేషనల్ హైవే అధికారులు సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల ఆ ప్రమాదం జరిగిందని దానికి బాధ్యత వహిస్తూ వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 6 గ్రామాలలో కు ప్రధాన రహదారికి సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. 6 నెలల కాలంలో 18 మంది రోడ్డు ప్రమాదం గాయాలతో కొంతమంది మరణించారన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డోన్ మున్సిపల్ కౌన్సిలర్ పి. సుంకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, తదితరులు పాల్గొన్నారు.